TGERC HYDERABAD INWARD
24 FEB 2025
No. Sign

తేది: 20-02-2025,

సిరిసిల్ల.

**శ్రీయుత గౌరవనీయులైన**

**తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమిషన్ చైర్మన్ గారికి,**

**హైదరాబాద్.**

**విషయం :** సిరిసిల్ల చేనేత మరమగ్గాల(పవర్లూమ్)కి కేటాయించిన కుటీర పరిశ్రమల LT IV(A) విద్యుత్ కేటగిరి లో **10 హెచ్.పి లోడ్** కలిగిన వినియోగదారునికి ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదా **75%** సబ్సిడీ **కరెంట్** ఇవ్వడం గురించి.

**అయ్యా,**

మా మనవి ఏమనగా, మేము సహకార విద్యుత్ సరఫరా సంఘం లి. సిరిసిల్ల (సెస్) వినియోగదారులం. మేము సిరిసిల్ల జిల్లాలో మరమగ్గాలు కలిగిన అతి చిన్న కుటీర పరిశ్రమలో కూలికి పనిచేసే ఆసాములం(వస్త్రాలు తయారు చేసే వారు). సిరిసిల్ల జిల్లాలో దాదాపుగా **1850** వస్త్ర ఉత్పత్తి దారులలో **80% మంది(ఆసాములు) 10 హెచ్.పి. లోడ్** కలిగి ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో 1999 సం. నుండి 2001 సం. వరకు 320 మంది చేనేత, కార్మికులు ఆకలి చావులతో చనిపోతే అప్పటి ప్రభుత్వం స్పందించి కుటీర పరిశ్రమల LT IV(A) కేటగిరి క్రింద 5 హెచ్.పి. లోడ్ కు 50% విద్యుత్ సబ్సిడి ఇచ్చారు. ఆ తర్వాత కాలక్రమేణ 2013-14 సంవత్సరములో 10 హెచ్.పి.ల వరకు విద్యుత్ సబ్సిడిని పెంచారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కాలక్రమేణ సగటు మనిషి యొక్క జీవన పరిణామాలు మారుతున్న మా బతుకులు మాత్రం మారడం లేదు. మరమగ్గాల పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ఉపాధి లేక ఎంతగానో ఇబ్బంది పడుతున్నారు.

గత సంవత్సరం నవంబర్ నెలలో ఇ.ఆర్.సి. వారు మా చేనేత కుటీర పరిశ్రమకి 25 హెచ్పి వరకు 50% సబ్సిడి కరెంట్ ని పెంచినారు. ఇది వస్త్ర తయారీ రంగానికి శుభవార్త అయినప్పటికీ, కూలికి పనిచేసే చిన్న ఆసాములకి ఉపయోగం లేదు. వ్యాపారస్తులు కూలికి పనిచేసే ఆసాములకు(వస్త్రాలు తయారు చేసే వారికి) పని కలిపించరు. భవిష్యత్తులో మేము ఉపాధి కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నది. కావున తమరు దయతో **10 హెచ్ .పి లోడ్ గల మా చిన్న** ఆసాములపై పెద్ద మనసు చేసుకొని **ఉచిత కరెంటు ఇవ్వడం లేదా 75% వరకు సబ్సిడీతో** కూడుకున్న కరెంటు ఇవ్వాలని కోరుతున్నాము. మరమగ్గాల వస్త్ర ఉత్పత్తి రంగంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగా ఉచిత విద్యుత్ లేదా 75% సబ్సిడీ రాయితీ కల్పించాలని మా చిన్న తరహా పరిశ్రమలకు మీ సహాయ సహకార అందించాలని వేడుకుంటున్నాము.

ధన్యవాదాలు... 🙏

భవదీయ

K. Suresh

Kodam Suresh ఆసామి

H.No 4-102/B, Chandrampet,

Sircilla, Rajanna Sircilla.

Ph: 9848710112